# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | ఔనా...! *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 32. | మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | తెలుగు కవుల అపరాధాలు | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 34. | ఒకే ఒక్క మిథునం *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 35. | కపాల దుర్గం *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కుజుడి కోసం *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | అగ్రహారం కథలు | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 39. | మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 40. | హంతకత్రయం *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 41. | రామకాండం *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 42. | అజ్ఞాత శత్రువు *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 43. | తోడు *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | **కథావాహిని - 2013** | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | శత్రుదేవోభవ | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | బీనాదేవీయం | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | డిటెక్టివ్ వెంకన్న కథలు | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 48. | డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు | వసుంధర | . . . | రు. 200-00 | రు. 180-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం *రూ.17/-* అదనంగా జతచేసి ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

వాహిని బుక్స్

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

258 (మే, 2014) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

సంపుటి : 14
సంచిక : 3
జూన్ : 2014

# రచన
ఇంటింటి పత్రిక

259

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: దాశరథి : బాపు :: రెండు రాష్ట్రాల్లో పర్యావరణం :: చిత్రకారుడు : చంద్ర

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేక రచన
దాశరథి కృష్ణమాచార్యులు గారు 7

## కథలు

కథాపీఠం కథ ...
పూతన – కె.వి.యస్. యోగానంద్ 34
మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
ముఖపుస్తకం – వెలమకన్ని మధుమతి 40
నాకు కోపం వచ్చింది
– ఎ.జి. కృష్ణమూర్తి 46
ఆఫ్రికన్ కథలు :: సాకు
– బిరగో డియోప్ :: కవన శర్మ 52
కథాపీఠం కథ ... ఓ ఇంటి కథ
– జక్కాన సింహాద్రినాయుడు 54
కథాపీఠం కథ ...
అవమానం – బచ్చు రాంబాబు 60
మనసు చూడ తరమా! – జి.యస్.లక్ష్మి 65
1958 ఒక ప్రేమ కథ – ఎ. అన్నపూర్ణ 73
సాఫ్ట్‌వేరమ్మాయి – మంత్రవాది మహేశ్వర్ 79

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 12
చిలకా ఎగిపో....!
– వసుంధర 83
అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 259
నిర్వహణ : 'విరించి' 8
కిరణ్‌ప్రభ కవిత – కరుణాకర్ రేఖాచిత్రం 11
సాహితీ వైద్యం – వసుంధర 26
అమృతవర్షిణి – డా॥ కె.వి.రమణ 51

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో....**
**సీతాసత్య : సాగి వర్మరాజు : యన్.కె.నాగేశ్వరరావు తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'



***The Only Magazine Administered by Writers***





**మ**న భారతావనిలో ఒక నూతన మహా శకం ప్రారంభం అయింది – కోటానుకోట్ల ఆశావహులైన ప్రజల ఆకాంక్షల అచంచల భీమ బలంతో. 'నమో మోదీ' నామస్మరణ రామనామ స్మరణగా మారుమ్రోగింది ఆసేతు హిమాచలం. ఆ స్మరణ అందించబోయే ఫలితాల కోసం సామాన్యుడు చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు.

✪ ✪ ✪

**ఇ**దివరలో ఓసారి ప్రస్తావించినట్లు మన రాష్ట్ర విభజన 1969లోనే జరిగి ఉండి ఉంటే ఈనాడు తెలుగు వారి మధ్య రగులుకున్న భేదాభిప్రాయలకు తావు ఉండేదే కాదు. ఇరు ప్రదేశాలూ ఈసరికి సర్వతోముఖంగా విలసిల్లుతూ ఉండి ఉండేవి.

ఏదోనాటికి జరగాల్సింది ఇప్పుడు జరిగింది. జరిగింది మంచికా కాదా అన్నది అప్రస్తుతం. ఏ కాలంలోనైనా ఒకరికి మంచిదనుకున్నది మరొకరికి మంచిది కాదనుకోవడం అందరికీ తెలిసినదే!

1969, 1972 విభజన ఉద్యమాలలో ఉద్యమించిన వారు ఇప్పుడు 70వ పడిలోకి ప్రవేశించి ఉంటారు. అలాంటి వారికి ఆనాటి ఉద్యమాలు ఎలా, ఎవరివల్ల కొరగాకుండా పోయాయో సంపూర్ణ అవగాహన ఉంది.

1969 నాటి ఉద్యమంలో దాదాపు 400 మంది కాల్పులలో చనిపోయారు. 1972 నాటి ఉద్యమంలో కూడా అంతకు కొంచెం తక్కువ సంఖ్యలో చనిపోయారు. ఇటీవలి ఉద్యమ కాలంలో 1000కి పైగా యువకులు ఆత్మాహుతి చేసుకున్నారు. ఈ మరణాలన్నింటికీ మూల కారణం నీచ రాజకీయాలు తప్ప


ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

మరొకటి కాదు - కానేరదు.

చివరాఖరికి రాష్ట్ర విభజన జరిగిపోయింది. ఇది ఒక చారిత్రక వాస్తవం! విభజన జరిగిన తీరు ఇరు ప్రాంతాల వారికీ ఆమోద యోగ్యంగా లేదు. అందుకు కారణభూతులైన వారికి ప్రజలు మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో తగు విధంగా జవాబు చెప్పారు. విభజన ఇరు ప్రాంతాల నాయకులకీ, ప్రజలకీ అసంతృప్తినే మిగిల్చింది. ఎవరూ సంతోషంగా లేరు మరి!

తెలంగాణ ఏర్పాటు సహజంగానే ఉద్యమ నాయకులకీ, ప్రజలకీ అమితానందాన్ని ఇచ్చింది. అందుకు తోడు ఉద్యమ పార్టీనే ప్రభుత్వం ఏర్పాటు చేయడం మరీ సంతోషదాయకం అయింది. వీరితో పాటుగా సంతోషించిన వర్గం మరొకటి ఉంది. వారు 1969 ఉద్యమంలో పాల్గొన్నవారు. ఆ నాడు ప్రాంతాలకీ, భాషలకీ అతీతంగా ప్రత్యేక రాష్ట్రం రావాలని కోరుకున్న వారు. వారిని తాజా ఉద్యమ నాయకులు గణనలోకి తీసుకోరు. అందుకు వారికుండే కారణాలు వారి కుంటాయి. అది వేరే సంగతి!

ఇక కొత్త ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే రాజధాని నుంచి నిర్మాణం చేసుకోవాల్సి ఉండడంతో కొండంత ఆశతో కొత్తగా ఏర్పడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వేపు మోరలెత్తి ఎదురు చూస్తున్నారు ప్రజలు. ఆ రెండు ప్రభుత్వాలూ జోడీ కట్టి ఉన్న కారణంగా వారి ఆశలు సఫలీకృతం కాగలవన్న నమ్మకం ప్రజలలో ఉంది.

ఇరు రాష్ట్రాల సామాన్య ప్రజలు కోరుకునేది సజావైన ప్రశాంత జీవనం మాత్రమే! ప్రముఖ సంపన్న వర్గాల ఆకాంక్షలకు భిన్నంగా వారిలో చిన్న చిన్న కోర్కెలు చాలానే ఉన్నాయి.

అందులో కొన్ని :

- ఆటోలో బేరాల్లేకుండా సరైన ఛార్జీలకు వెళ్లగలగడం
- మునిసిపాలిటీల్లో పనులు లంచాలు లేకుండా జరగడం (బర్త్/డెత్ సర్టిఫికేట్లకు కూడా కనీసం రు. 150/- లంచం ఇవ్వందే పని జరగదన్నది జగద్విదితం)
- కూరగాయలు, గాస్, పెట్రోలు సరసమైన ధరలకు లభించడం
- వీధుల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం
- తొక్కిసలాటలు లేకుండా ప్రశాంతంగా రైళ్లలోనూ, బస్సుల్లోనూ ప్రయాణించగలగడం
- ప్రతి ఊళ్లోనూ వృద్ధాశ్రమాలు కట్టిస్తామనే నాయకులు అందుకు బదులుగా వారి వారి పిల్లల సంపాదనలోంచి కొంత శాతం వారికి పింఛనుగా అందించబడే ఏర్పాటు చేయడం

మహాకవి దాశరధిగారి
'రుద్రవీణ' తొలి ప్రచురణ
వివరాలు


రుద్రవీణ

అభ్యుదయ కవి చక్రవర్తి
కవిసింహ, మహాకవి,
దాశరధి కృష్ణమాచార్యులు
"దాశరధి"

విశ్రుతి జ్యేష్ఠము
యాష్టాయి మాత్రమే

ప్రకాశకులు.
శ్రీ రామా అండ్ కో
తెనాలి.

సర్వస్వామ్యములు
ప్రకాశకులవి.
ప్రథమ ముద్రణ ౧౯౫౦.

౧౦౦౦ కాపీలు
కల్యాణి ప్రెస్,
తెనాలి.

ఇలాంటి చిన్ని చిన్ని ఆశలు తీర్చబడితే పొంగిపోగల అల్పసంతోషి మన దేశంలోని సామాన్యుడు. పర్యావరణాన్ని హరించే సింగపూరులూ, విశ్వనగరాలూ కాదు సామాన్యుడు కోరుకునేది - ప్రశాంత జీవనం. ఈ విషయం మీదే ఈ నెల ముఖచిత్రం!

(signature) 259

## ప్రత్యేక రచన

**మహాకవి దాశరధి**గారిని తలచుకోగానే 'గాలిబ్ గీతాలు', కొన్ని వందల కవితా ఖండికలు, అనేకానేక సినిమా పాటలు సామాన్యుల మదిలో మెదలడం సహజం!

ఆయన రచనలను కూలంకషంగా మధించి ఔపోసన పట్టకపోయినా ప్రతి ఒక్కరికీ స్ఫురణకు వచ్చేది ఈ క్రింది పద్యంలోని చివరి పాదం :

*నాకు తల్లివి నీవు నే నీకు తండ్రి*
*నల్ల నాటికి నేటికి ననుదినమ్ము*
*మ్రోయు చున్నావు నా గళమ్మున, కలాన*
*నా తెలంగాణ! కోటి రత్నాల వీణ!*

తెలుగు సాహిత్యమంటే ఏమాత్రం అభిమానమున్న వారికైనా నిరంతరం నోట నడయాడే ఈ పద్యపాదం వాడుకలో నలిగీ నలిగీ 'నా తెలంగాణ కోటి రతనాల వీణ'గా రూపాంతరం చెందింది. మహాకవి రాసిన దాన్నే యధాతథంగా పలకడం ఉచితం గదా!

1950లో 20 గీతాలను సంపుటీకరించి 'రుద్రవీణ' పేరిట ప్రచురించారు మహాకవి దాశరధిగారు. ఆ పుస్తక అంకితం(నా తెలంగాణకు)లోనిదే 'నా *తెలంగాణ! కోటి రత్నాల వీణ!*'.

ఆ వివరాలను ఇక్కడ ఇస్తున్నాము. – సం॥

### అంకితము

[నా తెలంగాణకు]

నను(గని పెంచినట్టి కరుణామయి నా తెల(గాణ! నీ గృహాం
గణ వనసీమలో బరుసు కంపలు నాటిన మా నిజాము రా
జును పడద్రోసినట్టి రణశూరుల వెచ్చని నెత్రు చుక్కలే
మణికలిత దీపమాలికల మాదిరి నీకు వెలుంగు లిచ్చెడిన్

పాటలు పాడితిన్ తెలుగుబాబులు నిద్దురమేలుకోగ, పో
రాటము సేయగా కరకు రాచరికమ్మును కూలద్రోయగా;
కోటి గళాల నొక్కకడ గూర్చితి విప్లవ శంఖ మొత్తితిన్
నాటికి నేటికిన్ తెలుగు నాటికి వెచ్చదనమ్ము లూదితిన్

వేయి స్తంభాల్‌గుడి వ్రాయించుకొన్నది
నాచేత ఏకశిలాచరిత్ర
వీర రుద్రమదేవి వినిపించుకొన్నది
నాచేత జన్మ జన్మాల కథలు
పోతన్నకవి కలబోయించు కొన్నాడు
నాచేత నేటి అనాటి కవిత
మునునూరి కాపన్న మ్రోయించు కొన్నాడు
నాచేత క్రాంతి వీణా చయమ్ము

నాకు తల్లివి నీవు నే నీకు తండ్రి
నల్ల నాటికి నేటికి ననుదినమ్ము
మ్రోయు చున్నావు నా గళమ్మున, కలాన
నా తెలంగాణ! కోటిరత్నాల వీణ!

౧



### రుద్రవీణ

తుంగభద్రానదీ భంగమ్ము లిరుక్రేవ
లొరసి పారుచు రుచు లరయుచుండ
కృష్ణవేణీ తరంగిణి నాలుకలు సాచి
దరుల రెండిట 'మజా' లరయు చుండ
గోదావరీ వీచికా దివ్య హస్తమ్ము
లిరు కెలంకుల మన్ను తరచుచుండ
బోటి కిన్నెరసాని మాటి మాటికి పొంగి
రెండు వైపుల దరు లండ గొనగ

ఇటు నటును తెల్గునేల లారటము జెంది
కలసి పో(జూచుచున్న యట్టులనె తోచు;
కలిపి వేయుమి, నా తెలంగాణ తల్లి!
మూడు కోటుల నొక్కటే ముడి బిగించి

నా కోర్కె తీర్పు మమ్మా!
నీకు మదీయాశ్రుకణ వినిర్మిత మాలా
నీకమ్ము సమర్పించెద
గాక; విశాలాంధ్రమనెడి కల నిజమగుతన్

౨




# ఆనందనిలయం

*యుక్తా హార విహారస్య యుక్త చేష్టస్యకర్మసు ।*
*యుక్త స్వభావ బోధస్య యోగోభవతి దుఃఖః ॥*

ఎక్కడ పడితే అక్కడ, ఏది పడితే అది, ఎంత పడితే అంత తినకూడదని పెద్దలు చెప్పినా, ఆహారవిహారాల్లో పరిమితుల్ని పాటిస్తూ నియమబద్ధంగా జీవించాలని ఎందరుపదేశించినా, ఆధునికులమైన మనం పెడచెవిన పెడుతున్నాం. పెడదారినపడుతున్నాం. శుచిగా, రుచిగా వున్న తిండిని ఎంపిక చేసుకొనే తీరికా, ఓపికా లేక వేళాపాళా లేక ఆ సమయానికి దొరికిన దానితోనే కడుపు నింపుకుంటున్నాం. విందులు, వినోదాలు అంటూ కొందరు, ఇన్‌స్టాంట్ ఫుడ్ అంటూ మరికొందరు ఇంటి భోజనానికి దూరమవుతున్నారు. అమ్మచేతి వంటకం కంటె అమ్మకానికి దొరికే ఖరీదైన నాసి పదార్థాలకు, బజారు పదార్థాలకు ఆకర్షితులమవుతున్నాం.

'హితభుక్, మితభుక్' అని హితాహారాన్ని, మితాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆయుర్వేదం పేర్కొంటుంది. ఆహార విహారాల్లో, కర్మాచరణలో, నిద్రించడంలో, మేల్కొనడంలో యుక్తాయుక్తాలను విచారించడమే యోగమని శ్రీకృష్ణపరమాత్మ అర్జునుడికి బోధించాడు భగవద్గీతలో. ఆ బోధన అర్జునినికే కాదు సర్వమానవాళికీ!

తినే అన్నం దోషభూయిష్టమయితే మనస్సు కలుషితమవుతుంది. ఏకాగ్రత, చిత్తశుద్ధి, జ్ఞాపకశక్తిహీనమై ధర్మాచరణలో సద్వర్తనలో లోపమేర్పడుతుంది. ఎక్కువగా మాట్లాడితే ఆయుర్దాయం తగ్గిపోతుంది. ఎక్కువగా మానసిక ఒత్తిళ్ళకులోనయినప్పుడూ ఆయుఃప్రమాణం తగ్గిపోతుంది. కష్టాలనుసైతం సానుకూల దృక్పథంతో అనుభవిస్తూ సంతోషంగా జీవించడం మానవులు పూర్ణాయుష్మంతులవుటకు తొలిమెట్టు.

ఏదైన సమస్య ఎదురైతే దాన్ని సంతోషంగా స్వీకరించాలి. మనల్ని మనం పరీక్షించుకోవడానికి దొరికిన అవకాశంగా భావించాలి. సంయమనం పాటించడానికి, శక్తిమంతులుగా సంస్కరించబడటానికి సమస్యలెదుర్కొనడం అవసరం. అలసట, నిరుత్సాహం, నిరాసక్తత, మానసిక దౌర్బల్యం – ఇలాంటివాటిని దరిచేరనీయక మనస్ఫూర్తిగా నిండుగా నవ్వుతూ జీవించడం మలిమెట్టు.

కుటుంబ బాంధవ్యాలు, ఆత్మీయతానురాగాలు జీవితం పట్ల ఉత్సాహాన్నీ, ఉత్తేజాన్నీ కల్గిస్తాయి. కుటుంబ సభ్యులతో, తాముంటున్న ఊళ్ళోగానీ, నగరంలోగానీ గాఢ స్నేహబంధాన్ని నెరపుతూ సాధ్యమైనంతమేరకు తోటివారికి సాయమందిస్తూ సానూకూల దృక్పథాన్ని కల్గియుండటం మరో మెట్టు. తమ జీవితానికో ప్రయోజనం ఉందనుకుంటూ జీవించడం, దానికోసం తపించడమే సానుకూల దృక్పథం.

ప్రతీ పనిలో ఎప్పుడూ సానూకూల క్రియాశీలకుడిగా వుండాలి. ద్వంద్వాలను అంటే మంచీ, చెడూ, జయాపజయాలు, శీతోష్ణసుఖదుఃఖాలు, పొగడ్తలను, అవమానాలనూ సమభావనతో అనుభవించాలి. బాహ్యంగా శక్తిమంతంగా వుంటూ అంతరంగా ప్రశాంతంగా వుండటమే సానుకూల దృక్పథం. ఆత్మవిశ్వాసంతోపాటు జీవితం పట్ల ధార్మిక, ఆధ్యాత్మిక, తాత్త్విక దృక్పథం కల్గియుండటం ఇంకోమెట్టు.

ఆధ్యాత్మికత అంటే దేవాలయాల్లో పూజలు, ఆచార కర్మలు చేయడమేనని అనుకోరాదు. సంపూర్ణమైన అవగాహనతో, జాగరూకతతో, సమభావంతో ప్రతి పనినీ చేస్తూ భావనాప్రధానమైన ఫలాపేక్షలేని ప్రార్థనానందనిలయుని అనుగ్రహం కోసం చేయడమే ఆధ్యాత్మికత.

ఆనందం ఎక్కడో వుందని, దాన్ని పొందాలనే ఆరాటంలో నిరంతరం దాన్ని వెతుక్కుంటుంటాం. నిజానికి ఆనందం ఎక్కడో లేదు. అది మనతోటే మనలోనే వుంది. మనసు ఆడించే ఆటలో ఆ విషయాన్ని గ్రహించం. ఈర్ష్యాద్వేషాలకు, కోపోద్రేకాలకు లోనుకాకుండా నిగ్రహంగా వుంటే ప్రతీక్షణం నూటికి నూరు పాళ్ళు జీవిస్తూ ఆనందించవచ్చు.

యోగీశ్వరుడైన శ్రీకృష్ణుడు శత్రువుల నెదుర్కొన్నప్పుడు కూడా నెమిలీక ధరించి హాయిగా మురళిని మ్రోగిస్తూ ఆనందాన్ని అనుభవించాడు. ఎల్లప్పుడూ ఆనందంగా వుండడం ఆయన లక్షణం.

*మరి మనమో?* ❖

బిరగో డియోప్ ఫ్రెంచిలో చెప్పిన

# ఆఫ్రికన్ కథలు

స్వేచ్ఛానుకరణ

నవనశర్మ

## 3. సాకు

"యజమాని అతిథులని ఎంతో గౌరవించవచ్చు. కాని కొన్నిసార్లు చిన్న విషయాలకే కోపగించుకొని వారిని వెళ్లగొట్టవచ్చు" అన్నాడు పిల్లలతో అమడల కవుంబా తాత.

"ఆ కథ చెప్పవూ" అని అడిగారు పిల్లలు.

"మీకు ఎన్నాళ్లకి వెళ్లని అతిథిని, డియ(యి)ల్ ఏ కారణంగా వెళ్లగొట్టాడో ఆ కథ చెప్తాను వినండి" అంటూ తాత కథ చెప్పసాగాడు.

✪ ✪ ✪

ఆ రోజుల్లో భీమా కంపెనీలు లేవు. ఇవాళ కొని రేపు బాకీ తీర్చే పద్ధతులు లేవు. రెండు పెన్నీలు ఇచ్చి ఏడు పెన్నీలూడలాక్కునే అప్పుల వాళ్లు లేరు. జిల్లాని పరిపాలించే వాడు, అంటే పట్టుకొని పీడించేవాడు, ఒకడే ఉండేవాడు. ఇప్పటిలాగా మన దేశంలో లెబనీస్ ఎక్కడపడితే అక్కడ లేరు. ఇంతమంది సిరియన్లు లేరు. మారిటానియా నుంచి వచ్చిన మూర్‌లు ఉండేవారు.

అప్పుడు స్థానిక భాష ఊలఫ్ సెరెరె. ఆ భాషని ఇక్కడి స్థానిక నల్లని వారు మాట్లాడిన దానికంటే, బాగా మాట్లాడ గలిగిన తెల్ల షావుకార్లుండేవారు. అయితే ఆ తెల్ల షావుకార్ల కంటే ఇక్కడి నల్లని స్థానికులు చక్కని ఫ్రెంచి మాట్లాడగలిగే వారు. ఆ తెల్లవారు ఫ్రెంచివారే గాని ఎప్పుడూ పారిస్ చూసిన వారు కాదు. వారు కొండ జనాలు – సెనెగెల్‌కి కొండ దిగి వచ్చిన వారు.

కష్ట దినాల్లో రైతులు ఈ వ్యాపారుల దగ్గర అప్పు చేసేవారు. దాంతో తమ దేహాల్ని, ఆత్మల్ని, పంటలని, కుటుంబాలని రక్షించుకొనేవారు. పంట పండాక అప్పు తీర్చేసి తాకట్టు పెట్టిన వస్తువులని వెనక్కి తెచ్చుకొనేవారు. తిరిగి వాటిని కష్టకాలపు రోజులు వస్తే తాకట్టు పెట్టాలి కదా!

ఆ వ్యాపారులకి తెల్ల యజమానులుండేవారు. యజమానులు జిల్లా కేంద్రంలో ఉండేవారు. వాళ్ల ఊరు సెంట్ లూయిస్ అంటూ ఉండేవారు. కాదనగలవారెవరూ లేక అదే పాటి అయి ధర చెల్లింది. అటువంటి ధనికుల్లో డియోల్ ఒకడు. అతడు ధనికుడు. పైగా అతిథులపట్ల కల్పవృక్షం అతను.

ఆ రోజుల్లో దేశం నిండా చినస్వాములుండేవారు. ఇస్లామ్ మత గురువులు పెదస్వాములు. వారు మదరసాలు నడుపుతారు. చినస్వాములకా బాదరాబాందీలు ఏమీ ఉండేవి కావు. వారికి పెదస్వాముల రక్ష ఉంటుంది. చిన స్వాములు గ్రామం నుంచి గ్రామానికి, జిల్లా నుంచి జిల్లాకి తిరుగుతూ, నమ్మినవారి ఆతిథ్యం స్వీకరిస్తూ, ఆతిథ్యం ఇచ్చిన గృహస్తులను ఆశీర్వదిస్తూ సాగినన్ని దినాలు ఉండి పోతూ ఉంటారు. పొమ్మనదనీ, పొగ పెట్టదనీ డియాల్‌కి మంచి పేరుంది. అది మారుమోగేది.

ఆ మోత సిరిన్య ఫాల్ చెవిన పడింది. సిరిన్యుడు డియాల్ ఇంటికి బయల్దేరాడు. ఇతనికి ఖలా తెలియదు. ఖసిరనే తెలియదు (ఆకలి తెలియదు. బీదరికం తెలియదు). కొరాన్ మొదటి అధ్యాయంలోని 7 శ్లోకాల ఫటిహా వచ్చు. మిగిలిన అధ్యాయాల గురించి పెదస్వాముల వద్ద కొద్దిగా విన్నాడు. పామరులకి ఆ కించిత్ జ్ఞానే మరాబౌత్ (గురువు). అతనే సన్యాసి, పరివ్రాజకుడు, గౌరవనీయుడు. ఆ విధంగా ఆ చిన సన్యాసి చెలామణి చేసుకొంటూ ఉంటాడు.

శ్రమపడి సంపాదించుకోడు. కాని గొప్ప విలాసంగా బతకాలనుకొంటాడు. తన కిచ్చిన భోజనానికి, వసతికి, బట్టకి, బుట్టకి బదులుగా, ఆశీర్వాదాలతో వెల చెల్లిస్తూ ఉంటాడు. అదీ ఎలాగంటే పెద్దల చేతుల మీద, పిల్లల బోడి తలల మీద తన లాలాజలం (గంగాజలంలా) చిలక రిస్తూ ఉంటాడు.

చినస్వామి చేతిలో ఎప్పుడూ కమండలం ఉంటుంది.

పూసలదండ చేతిలో ఉండదు. అది జపమాల అయినా అతనికి జపం చెయ్యటం బద్ధకం కనక దాన్ని అలంకారంగా మెడలో ధరిస్తాడు. దారి పొడుగున భక్తుల ఇళ్లలో తృప్తిగా భుజిస్తూ నిద్రపోతూ ఆ సోమరి కొద్ది రోజులకి డియాల్ గృహానికి చేరుకొన్నాడు.

డియాల్ యదార్థమైన ముసల్మాన్, సెంట్ లూయిస్ పురపుత్రుడు, వొలోఫ్ జాతిరత్నం. అందుచేత అతను సిరిన్యుడిని ఇంట్లో పెట్టుకొని, పళ్లెంలో మంచి వంటకాలు వడ్డిస్తూ ఆతిథ్యం ఇవ్వసాగాడు.

ఆ ఇంట్లో అమ్మలకి పిల్లలంటే ముద్దు. కథల తాత పిల్లలని క్రమశిక్షణలో పెంచాలని చెప్తే వినే రకాలు వారు. అటువంటి అమ్మలు సిరిన్యుడు వచ్చాక, ముసలితాత వారిస్తున్నా వినకుండా పిల్లల్ని కసురుకోసాగారు.

"అదిగో ఆ చినస్వామి జపం చేసుకొంటున్నప్పుడు అటు కేసి మీరు వెళ్లి గొడవ చేస్తే మీ వీపులు డప్పుల మోతలు మోగుతాయి" అంటూ వాళ్లకి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చినస్వామి కళ్లు మూసుకొంటే వారు అది జపంగా భ్రమించే వారు – మాగన్నుతో నిద్రిస్తున్నాడని తెలియక.

గృహిణులకి తాత సంరక్షణకి సమయం చాలటం లేదు. దాంతో తాత పిల్లల పక్షం అయిపోయాడు.

"కుక్క తోక పట్టుకొని ఎవరైనా స్వర్గానికి వెళ్లగలరా! సిరిన్యుడు మిమ్మల్ని ఎక్కడికైనా తీసుకు వెళ్లగలిగితే అది స్వర్గం అవదు. అది ఇరుకు నరకం మాత్రమే అవుతుంది" అన సాగాడు తాత ఆడవారితో.

వాళ్లు, "చినస్వామిని, నీలా అసహ్యించుకొనేవారిని దేవుడో కంట కనిపెడ్తూ ఉంటాడని మర్చిపోకు" అని హెచ్చ రించేవారు తాతని.

అంతటితో ఊరుకోక వారు తాతకి వ్యతిరేకంగా యజ మాని డియాల్ చెవి కొరికారు.

"నువ్వు సిరిన్యుడి గురించి ఒక్క తప్పుడు మాట అన్నా ఊరుకోను జాగ్రత్త!" అంటూ యజమాని తాతని అదుపులో పెట్టాడు.

అయితే సిరిన్యుడు నలుగురితో భోం చేసేటప్పుడు పాటించాల్సిన మర్యాదలని పట్టించుకొనే రకం కాదు. అతనికి కొరాను గురించి ఉన్న జ్ఞానం అతని సంస్కారం ఒకే స్థాయివి.

అతను అన్నింట్లో చెయ్యి ముంచేవాడు. కోడి మొత్తాన్ని నోట్లో కుక్కుకునేవాడు. తింటూ తింటూ గోక్కునేవాడు. నోట్లోది కాండ్రించి ఉమ్మేవాడు. ముక్కు చీదేవాడు. డియాల్ అన్నింటిని భరించేవాడు. కాని ఎన్నాళ్లకి వెళ్తాననడు సిరిన్యుడు.

పంటల కాలం వచ్చింది. రైతులు గాడిదల మీద తెచ్చిన వస్తువులతో బజార్లు నిండిపోయాయి. బజార్లలో జంతికలు, కరకరా వేయించిన బ్రెడ్డు, ఇంకా ఇతర చిరుతిళ్లు పోగుపోసి అమ్ముతున్నారు. అక్కడికి షికారు వెళ్లిన సిరిన్యుడు ఆశీర్వా దం ఇచ్చి జంతికలు స్వీకరించి జేబులో పోసుకున్నాడు. అంతకు ముందే డియాల్ ఇంటివారు పెట్టిన మాంసం, పిండి శుభ్రంగా తిన్నాడు. పాలు తాగి ఉన్నాడు. అందుకని జంతికలు తరువాత తినడానికి ఉంచుకొన్నాడు.

యజమాని డియాల్ ప్రార్థనకి కూర్చోబోతూ సిరిన్యుడిని చూసి, "రండి రండి" అంటూ ఆహ్వానించాడు.

సిరిన్యుడు తనూ పూజ చేయటానికి కూర్చోబోయి పూసల దండ కోసం జేబులో చెయ్యి పెడ్తే దండ బదులు జంతికలు తగిలాయి. అవి తీసి నోట్లో వేసుకొని కరకరా నమలసాగాడు. ఆ శబ్దం విన్న డియాల్ కోపంతో ఊగి పోతూ, "నీ తప్పులెన్నో క్షమించాను. కాని వాటికి హద్దు లేకుండా పోతోంది. పూజ సమయంలో జంతికల సేవన ఏ విధంగాను సమర్థనీయం కాదు. నా సహనం చచ్చిపో యింది. నువ్వు పెట్టాబేడా తీసుకుని బయల్దేరు" అన్నాడు.

ఆ మాటలకి నిద్రలో జోగుతున్న సుద్దుల తాత నిద్రకి భంగమైంది కాని జరుగుతున్నది అతన్ని సంతోషంతో నింపింది.

సిరిన్యుడు బయటకు విసిరివేయబడ్డాడు.

✪ ✪ ✪

"ఎన్నో భరించిన డియాల్, ఇంత చిన్న విషయానికి ఎందుకంత కోపం తెచ్చుకొన్నాడు? ఎన్నో బరువులు మోసే గాడిదకి చివరి మాట ఎంత చిన్నదైనా నడ్డి విరుగుతుంది అంటారు తెలుసు కదా! కరకర శబ్దం, డియాల్ సహనపు హద్దుకి బయట పడింది. ఆ సాకుతో సిరిన్యుడిని డియాల్ సాగనంపాడు" అంటూ కథల తాత తను పిల్లలకి చెప్తున్న కథ ముగించాడు.

✪

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020